www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 3 డిసెంబర్ 2025

5

తిరుపతి



వేలంపాడు ఘటనతో ఎల్‌పిజికి సంబంధం లేదు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి జిల్లా వేలంపాడు గ్రామంలో ఇటీవల జరిగిన ప్రమాదంతో ఎల్పీజీకి ఎలాంటి సంబంధం లేదని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ చీఫ్ జనరల్ మేనేజర్ వి.వెట్రిసెల్వకుమార్ తెలిపారు. ఆ ప్రమాదం ఎల్పీజీ ట్యాంకర్ ట్రక్ పేలుడు వల్ల జరగలేదన్నారు. అధికారుల నుంచి అందిన సమాచారం ప్రకారం.. ఆ ప్రమాదం ఒక పరిశ్రమ ప్రాంగణంలో ఒక ప్రైవేట్ ఆపరేటర్ నైట్రోజన్‌తో వెసల్/ట్యాంక్‌కు ప్రెజర్ టెస్టింగ్ నిర్వహిస్తుండగా జరిగిందన్నారు. అందువల్ల ఆ ఘటనతో ఎల్పీజీకి ఎటువంటి సంబంధం లేదన్నారు.



శెట్టిపల్లి లబ్ధిదారులకు త్వరలో పట్టాలు

తిరుపతి జిల్లాలోనే 'గూడూరు'..?

'డిఆర్‌సి'లో మంత్రి అనగాని

'గ్రేటర్'కు సహకరించండి..!

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు తోడ్పాటు అందించాలని ఇన్‌ఛార్జి మంత్రి, రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీసీహాల్‌లో జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం జరిగింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అధ్యక్షత వహించారు. మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి తిరుపతి జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. తిరుపతి కార్పొరేషన్ ప్రస్తుతం 30.174 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉందని, దీన్ని మరింతగా 270.23 చదరపు కిలోమీటర్లకు విస్తరించాల్సి ఉందన్నారు. ఇందుకోసం జిల్లాలోని ప్రజాప్రతినిధులు సంపూర్ణ తోడ్పాటు అందించాలన్నారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని శెట్టిపల్లి సమస్యను పరిష్కరించామని, నిర్ణీత గడువులోగా సంబంధిత లబ్దిదారులకు పట్టాలను అందజేయాలన్నారు. 2026, జనవరిలో ఫ్లెమింగో ఫెస్టివల్‌ను మరింత ఘనంగా నిర్వహించాలని సూచించారు. అందరికీ ఇల్లు కార్యక్రమానికి సంబంధించి భూసేకరణ కోసం ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించాలన్నారు. టిడ్కో గృహాలకు సంబంధించి సంబంధిత మంత్రితో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. తిరుపతి నియోజకవర్గంలో 22ఏలో ఉన్న భూములు ఎండోమెంట్ పరిధిలో లేకుంటే అలాంటి భూములు 22ఏ నుండి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డిఓ కార్యాలయాల నిర్మాణానికి, కోట, వాకాడు, బాలాయపల్లి, వెంకటగిరి,ఒజిలీ ,పెళ్లకూరు, సత్యవేడు, తొట్టంబేడు, నాగలాపురం, నారాయణవణం కార్యాలయాల మరమ్మతులకు రానున్న బడ్జెట్లో నిధులు కేటాయించేలా చర్యలు చేపడతామన్నారు.

కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ నవంబర్ ఆరో తేదీ కెవిబిపురం మండలం ఓలూరు రాయలచెరువు తెగిపోవడంతో అధికారుల సమన్వయంతో నాలుగైదు రోజుల్లోనే సాధారణ స్థితికి తీసుకొచ్చామన్నారు. 3.50 కోట్ల నష్టపరిహారాన్ని అందించామన్నారు. శెట్టిపల్లికి సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించామని, ఈనెల 22లోపు అన్ని పనులను పూర్తిచేసి పట్టాలను లబ్దిదారులకు అందజేస్తామన్నారు. గ్రేటర్ తిరుపతి కార్పొరేషన్ కోసం 10 లక్షల జనాభా ఉండేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రికి సూచించామన్నారు. తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట, ఏర్పేడు, ఆర్‌సి పురం సంబంధించి 63 గ్రామ పంచాయతీలను కార్పొరేషన్‌లో కలిపేందుకు ప్రతిపాదించామని, 13 గ్రామ పంచాయతీలు మాత్రమే ఆమోదం తెలిపాయన్నారుర. జిల్లాలో అందరికీ ఇల్లు కార్యక్రమంలో గృహాలను మంజూరు చేసేందుకు భూసేకరణకు వెళ్లాల్సి వస్తుందన్నారు. స్వర్ణముఖి ఆక్రమణలను తొలగించేందుకు సర్వే చేపడుతున్నామన్నారు. సింహాచలం కండ్రిగ రిజర్ ఫారెస్ట్ ల్యాండ్ ఉందని, ఇంతకుముందు ఆ గ్రామస్తులకు డీకేటి పట్టా ఇచ్చారని, అయితే ఇటీవల కోర్టు వాటిని రద్దుచేసి ఇతర ప్రాంతాల్లో పట్టాలు ఇవ్వాలని సూచించారన్నారు. ఇందుకోసం సుమారు 200 ఎకరాల భూమి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు పరిధిలోని కలువాయి మండలాన్ని అలాగే నెల్లూరు రెవిన్యూ డివిజన్ పరిధిలోని సైదాపురం ,రాపూర్ మండలాలను తిరుపతి జిల్లాలోని గూడూరు రెవెన్యూ డివిజన్ లో కలిపేందుకు గజట్ నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. 2026 జనవరి నెలలో ఫ్లెమింగో ఫెస్టివల్ను పెద్ద ఎత్తున చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో సుమోటోగా కాస్ట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ 2,32,955 మందికి చేశామన్నారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఏర్పేడు- పూడి మధ్య బైపాస్ లైను, గూడూరు -రేణిగుంట మధ్య మూడవ లైను, తిరుపతి - కాట్పాడిమధ్య డబుల్ లైన్ ,అలాగే సదరన్ రైల్వే పరిధిలో అరక్కోణం- రేణిగుంట మధ్య మూడు, నాలుగు లైన్లు, గుమ్మిడి పూండి- గూడూరు మధ్య మూడు, నాలుగు లైన్లు 6666.35 కోట్ల రూపాయలు ఖర్చుతో నిర్మించనున్నారని, వీటి భూసేకరణ కోసం నిర్దిష్ట సమయాన్ని నిర్దేశించుకుని 2026 మార్చి 31 లోపు భూసేకరణను పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న 16 తహశీల్దార్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అలాగే జిల్లాలో విఐపి, వివిఐపి కార్యక్రమాలకు చెల్లించాల్సిన 6.45 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయాలని మంత్రిని కోరారు. దాదాపు నాలుగు గంటల పాటు సమావేశం జరిగింది. 36 శాఖలపై అధ్యయనం చేశారు. పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలన్నారు. తిరుపతి పట్టణవాసులు రైల్వేజోన్ కావాలని అడుగుతున్నారని, ముఖ్యమంత్రి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్‌సిలు బల్లి కల్యాణ చక్రవర్తి, సిపాయి సుబ్రహ్మణ్యం, చంద్రగిరి, సూళ్లూరుపేట, తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి, గూడూరు ఎమ్మెల్యేలు పులిపర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్ రెడ్డి, నెలవల విజయశ్రీ, కోనేటి ఆదిమూలం, రామకష్ణ, పాశం సునీల్ కుమార్, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, క్లీన్ అండ్ గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహా యాదవ్, డి సి సి చైర్మన్ రాజశేఖరరెడ్డి జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

> గూడూరు నియోజకవర్గం నెల్లూరులో కలపాలని గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు కోరారు. భౌగోళికంగా గూడూరు నెల్లూరు దగ్గర ఉన్నప్పటికీ వివిధ కారణాల రీత్యా గూడూరును తిరుపతిలో కలపడానికి కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, దుగ్గరాజపట్నం పోర్టు అభివృద్ధి దిశగా ఉంది కనుక రానున్న రోజుల్లో తిరుపతి మరింత అభివృద్ధి చెందడానికి ఇది కీలకం కానుంది. ఐదు మండలాలకు సంబంధించి గూడూరుకు నేషనల్ కనెక్టివిటీ ఉంది.

'ఎండ చూసి... ఎన్నాళ్లయ్యిందో..'

- వారం రోజులుగా ముసురు
- వీడని తుపాను చలిగాలులు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఈ ఏడాది తిరుపతి జిల్లాను తుపాన్లు ముంచెత్తుతున్నాయి. నిన్నగాక మొన్న మొంథా తుపానుతో అల్లాడితే, నేడు దిత్వా తుపాను ప్రభావంతో నాలుగు రోజులుగా చిరుజల్లులతో ముసురు పట్టుకుంది. 'ఎండ మొహం చూసి ఎన్నాళ్లయ్యిందో' అన్నట్లుగా జనం ముసుగుతన్ని ఇళ్లల్లో పడుకునే పరిస్థితి. చల్లని గాలులతో ఏ ఇంట్లో చూసినా ఫ్యాన్లు వేసుకునే పరిస్థితి లేదు. జిల్లాలో చెరువులు, ప్రాజెక్టులు నిండుకుండలను తలపిస్తున్నాయి. అయితే నవంబర్‌లో రాయలచెరువు తెగి తొమ్మిది అడుగుల నీరు ప్రవహించి ఐదు గ్రామాలను ముంచెత్తిన ఘటన జిల్లావాసులు మరవలేదు. ఎపుడు ఏ కట్ట తెగుతుందోననే భయం మాత్రం ఆయకట్టు గ్రామాల్లో నెలకొని ఉంది.

చెరువులకు జలకళ

దొరవారిసత్రం : వరుణుడు కరుణతో చెరువులు జలకళ సంతరించుకున్నాయి. దీంతో రైతులు నారుమళ్లు పోసుకుని నాటేందుకు సిద్ధమవుతున్నారు. పైరుకు సోకిన తెగుళ్లకు, కలుపు నివారణకు, నాట్లకు ఈ వర్షం ఎంతో ఉపయోగమని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బత్తినయ్య కోనకెళ్లి...

ఏర్పేడు : ముసలిపేడు పంచాయతి బత్తినయ్య కోనకు శ్రీకాళహస్తికి చెందిన 22 మంది భక్తులు వెళ్లి అటవీ ప్రాంతంలో చిక్కుకుపోయారు. సోమవారం వెళ్లిన భక్తులు మంగళవారం తిరిగి వస్తుండగా దారి మధ్యలో వరద ప్రవాహం అధికంగా ఉండడంతో చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న టిడిపి నాయకులు మనోహర్‌నాయుడు ఫిర్యాదు మేరకు శ్రీకాళహస్తి ఎంఎల్‌ఎ బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి స్పందించి అధికారులను అప్రమత్తం చేశారు. ఏర్పేడు తహశీల్దార్ ఎం.భార్గవి, ఎంపిడిఒ సౌభాగ్యమ్మ ముసలిపేడు చేరుకుని జెసిబి, ట్రాక్టర్; రోప్‌సాయంతో రెండు బృందాలను తీసుకెళ్లి భక్తులను సురక్షితంగా తీసుకొచ్చారు.

చేనేత కార్మికులను ఆదుకోవాలి : రాయవరపు శ్రీనివాసులు

గూడూరు టౌన్ : తుపాన్లతో చేనేత కార్మికులకు రోజు గడవడం లేదని, పనుల్లేక అప్పులతో బతకాల్సి వస్తోందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ రాయవరపు శ్రీనివాసులు అన్నారు. గూడూరు సబ్‌కలెక్టర్‌కార్యాలయం ఎదుట నేతన్నలతో కలిసి నిరసన తెలిపారు. ఎఒకు వినతిపత్రం అందజేశారు. అక్టోబర్ నుంచి తుపాన్లతో మగ్గం గుంటల్లో నీరు చేరి నియోజకవర్గంలోని గూడూరు, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లోని గ్రామాల్లో ఉన్న చేనేత కార్మికులు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. చేనేత కుటుంబాలకు ఏడాదికి 25వేల నగదు, 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారని, వెంటనే న్యాయంచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారా వెంకటప్పయ్య, జె.మురళి, కన్న బ్రహ్మయ్య పాల్గొన్నారు.

మూలకోనకు తాత్కాలికంగా తాళం

పుత్తూరు టౌన్ : దిత్వా తుపాను ప్రభావంతో మూలకోన వాటర్‌ఫాల్స్‌ను తాత్కాలికంగా మూసివేశామని, యాత్రికులు గమనించాలని స్థానికులు తెలిపారు. యాత్రికులు తుపాను తగ్గే వరకూ ఈ వాటర్‌ఫాల్స్‌కు రావద్దని, మూలకోన ఆలయానికి తాత్కాలికంగా తాళం వేసినట్లు తెలిపారు. అటవీశాఖ ఆదేశాల మేరకు యాత్రికులు అనవసర ప్రయాణాలు చేయొద్దని విజ్ఞప్తి చేశారు.



భక్తులను కాపాడిన రెస్క్యూ టీం

ఇసుకతాగేలి చెరువుకు గండి

ఏర్పేడు : మండలంలోని ఇసుక తాగేలి చెరువుకు గండి పడింది. చెరువులోని నీరు కలుజు సమీపంలో పడిన గండి ద్వారా వెలుపలికి వెళుతుండడంతో గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు. ఈ చెరువు కింద సుమారు 100 ఎకరాలకు పైగా సాగు భూములున్నాయి. నీటి సంఘం అధ్యక్షుడు ముని రామిరెడ్డి సమాచారంతో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు చెరువు వద్దకు చేరుకుని గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఏర్పేడు తాసిల్దార్ ఎం. భార్గవి, ఎంపీడీవో సౌభాగ్యమ్మ, ఇరిగేషన్ డి.ఈ ఆదినారాయణ నాయుడు, ఏ.ఈ జయ కుమార్, వీఆర్వో శ్రీవిద్య, వీఆర్ఏ జగదీష్, పోలీస్ లు చేరుకున్నారు. ఇరిగేషన్ ఏ ఈ జయకుమార్ గ్రామస్తుల సహాయంతో గండి పడిన ప్రాంతంలో సుమారు 200 పైగా ఇసుక బస్తాలతో పూడ్చి అప్రమత్త చర్యలు చేపట్టారు. గండిపడిన ఇసుకతాగేలి చెరువుకు శాశ్వత పరిష్కారం చూపాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు రంగయ్య, వెంకటాద్రి విజ్ఞప్తి చేశారు. గండి పూడ్చే సహాయ కార్యక్రమాల్లో గ్రామస్తులతో కలిసి పాల్గొన్నారు. రెండేళ్ల క్రితం చెరువుకు గండి పడినా మరమ్మతులు చేపట్టలేదన్నారు.

- లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్ తెలిపారు. స్వర్ణముఖి నది బ్రిడ్జి వద్ద ప్రవాహాన్ని బాలిరెడ్డిపాలెం సమీపంలో మంగళవారం పరిశీలించారు. తూపిలపాలెం సముద్రతీరాన నిర్వహిస్తున్న మెరైన్ భద్రతా చర్యలను పరిశీలించారు.
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాలాయపల్లి తహశీల్దార్ విజయలక్ష్మి పేర్కొన్నారు. మూడో తేదీ వరకూ తుపాను హెచ్చరికలు ఉందన్నారు. కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.
- గోవర్ధనపురం సమీపంలోని బ్రిడ్జి వద్ద తహశీల్దార్ సుధీర్‌రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. అవసరమైతే వెంటనే స్పందించేలా రెస్క్యూ టీంలు సిద్ధంగా ఉన్నాయన్నారు.
- రేణిగుంట మండలం ఎల్లమన్నెం పంచాయతీలో నెలరోజులుగా నీటినిల్వతో ప్రజలు ఇబ్బందులు పడుతూ వచ్చారు. తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి చొరవతో మురుగుకాల్వలు పూడికతీయించి వర్షం నీరు సజావుగా పోయేలా సమస్య పరిష్కరించారు. ఎఇ హరికృష్ణ దగ్గరుండి కాల్వల్లో అడ్డంకులను తొలగించేలా చూశారు.

విద్యాదాత రమాదేవికి గౌరవ డాక్టరేట్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

లిటిల్ ఏంజెల్స్ స్కూల్ విద్యాసంస్థల అధ్యక్షురాలు డాక్టర్ ఎం. రమాదేవికి అమెరికాకు చెందిన గ్లోబల్ ఎన్విరాల్మెంట్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. గత 44 సంవత్సరాలుగా లిటిల్ ఏంజెల్స్ విద్యాసంస్థలను విజయపథంలో నడిపిస్తున్నారు. ఆమె చేసిన అత్యుత్తమ సేవ, విద్యను ప్రోత్సహించడంలో, న్యాయమైన, సమానమైన సమాజ అభివద్ధిని పెంపొందించడంలో ఆమె చేసిన గణనీయమైన కషికి గుర్తింపుగా ఈ గౌరవ డాక్టరేట్ ను అందజేశారు. ఈ సందర్భంగా లిటిల్ ఏంజెల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు శేఖర్ రెడ్డి, అరవింద రెడ్డి, కెఆర్. సుస్మిత, ఎంసి లక్ష్మి మాట్లాడుతూ నిత్యకషివరులు, మదుస్వభావి స్నేహశీలి అయినటువంటి గొప్ప విద్యావేత్త రమాదేవికి గౌరవ డాక్టరేట్ అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మశ్రీ పాల్గొన్నారు.

లోకోపైలెట్ల నిరసన

ప్రజాశక్తి - రేణిగుంట

రేణిగుంట రైల్వే స్టేషన్ వద్ద మంగళవారం ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రూ లాబీ వద్ద నిరసన దీక్ష ప్రారంభించారు. 48 గంటల పాటు ఈ నిరసన కార్యక్రమం సాగనుంది. యూనియన్ నాయకులు శ్రీధర్ మాట్లాడుతూ లోకోపైలెట్లకు, అసిస్టెంట్ లోకోపైలెట్లకు నాలుగు నైట్‌డ్యూటీలు బదులు రెండు నైట్ డ్యూటీలు మాత్రమే ఉండేలా చూడాలన్నారు. డిఎ 50 శాతం పెరిగినా, దానివల్ల ఇవ్వాల్సిన 25శాతం రన్నింగ్ అలవేషన్స్ పెంచాలన్నారు. హెడ్‌క్వార్టర్స్ నుంచి డ్యూటీకి వెళ్లిన తరువాత 36 గంటల లోపు తిరిగి వారి హెడ్ క్వార్టర్స్‌కు తీసుకురావాలన్నారు. పిరియాడికల్ రెస్ట్ 46 గంటలు ఉండాలన్నారు. ఇన్‌కం ట్యాక్స్‌లో 70శాతం మైలేజ్‌పై రిడక్షన్ ఇవ్వాలన్నారు. మహిళా లోకో పైలెట్లకు అసిస్టెంట్‌లకు రన్నింగ్ రూమ్‌లో తగిన సదుపాయాలు ఉండాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ నాయకులు జయరాం, ఎన్.శ్రీనివాసులు, కెవి రామకృష్ణ, జి.రవీంద్రబాబు, టి.సాంబమూర్తి పాల్గొన్నారు.

శివుని సేవలో ఐఏఎస్ ప్రద్యుమ్న

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యదర్శి ప్రద్యుమ్న ఐఏఎస్ మంగళవారం కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ ఈవో బాపిరెడ్డి సాంప్రదాయ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. రాహు-కేతు సర్ప దోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామీ అమ్మవార్లను దర్శించుకున్నారు. తదనంతరం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదంపండితులు ఆశీర్వచనాలు పలకగా, ఈవో బాపిరెడ్డి ముక్కంటి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

ఆధ్యాత్మిక కేంద్రంగా తిరుపతి : మంత్రి అనగాని

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

టెంపుల్ సిటీలకు తిరుపతి సెంట్రల్ జోన్‌గా చేసుకుని ఆధ్యాత్మిక అభివృద్ధికి సిఎం ఆదేశాలు జారీ చేశారని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. మంగళవారం తిరుమల శ్రీవారిని, తిరుపతి రూరల్ పాతకాల్వలో వెలసిన వకుళమాత అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో పాజిటివ్ వాతావరణం నెలకొందని, ప్రతి నెలా నూతన ఉత్తేజంతో సరికొత్త పెట్టుబడులతో భావితరాలకు మార్గనిర్దేశం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళుతోందన్నారు. విశాఖలో సిఐఐ సమ్మిట్ ద్వారా 12 లక్షల పెట్టుబడులతో 15 లక్షల మందికి ఉపాధి కల్పించేలా ఒప్పందాలు జరిగాయన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు కల్పించాల్సిన ఏర్పాట్లపైన టిటిడి అధికారులతో చర్చించనున్నట్లు చెప్పారు. విశాఖ, సెంట్రల్, రాయలసీమ మూడు జోన్‌లుగా విభజించి రాష్ట్రాభివృద్ధి జరుగుతుందన్నారు. రాయలసీమ జోన్‌కు తిరుపతి కేంద్రంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలన్న సిఎం ఆకాంక్షకు అనుగుణంగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. టిటిడి ఎక్స్ అఫిషియో సభ్యులు డాలర్స్ దివాకర్‌రెడ్డి వకుళమాత ఆలయ విశిష్టతను మంత్రికి వివరించారు.



శ్రీవారి సేవలో ఇన్‌ఛార్జి మంత్రి

తుడా చైర్మన్‌తో చెంగారెడ్డి భేటీ

తిరుపతి టౌన్ : తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తో నగరి మాజీ ఎమ్మెల్యే రెడ్డివారి చెంగా రెడ్డి భేటీ అయ్యారు. ముందుగా తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డిని రెడ్డివారి చెంగా రెడ్డి దుశ్శాలువాతో సత్కరించి, మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ భేటీలో నగరి నియోజకవర్గంలో చేపట్టవలసిన అధివద్ధి పనులను గురించి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కి వివరించారు. ఈ సందర్భంగా వర్తమాన రాజకీయాల గురించి చర్చించారు. నగరి నియోజకవర్గంలో అభివద్ధి పనులకు తుడా తరుపున సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

రథోత్సవానికి మార్గం సుగమం

పల్లికొండేశ్వర ఆలయ చైర్మన్

ప్రజాశక్తి - నాగలాపురం

సురుటుపల్లి పల్లికొండేశ్వర ఆలయ భక్తుల పదేళ్ల కల నేటితో సాకారం అయిందని, ఇందుకు తోడ్పాటు అందించిన దాతలు నియోజకవర్గ ప్రోగ్రాం కమిటీ సమన్వయకర్త కూరపాటి శంకర్ రెడ్డి అందించిన 15 లక్షలు, పిచ్చాటూరు మిల్క్ డైరీ ఎండి మునిశేఖర్ నాయుడు అందించిన పది లక్షలు మొత్తంగా 25 లక్షలు మాడవీధుల్లో రథోత్సవానికి అడ్డంగా ఉన్న ఇంటి యజమానికి ఆ పైకం చెల్లించి ఆ ఇంటిని తొలగిస్తున్నామనీ ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పద్మనాభ రాజు తెలిపారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రథోత్సవానికి ఎలాంటి ఆటంకం లేకుండా ఇకపై మాడవీధుల్లో తిరుగుతూ భక్తులకు దర్శనమిస్తుందన్నారు. అలాంటి దాతలను సన్మానించడం, సత్కరించడం తమ బాధ్యతని, ఎంఎల్ఎ వక్రీకరించడం సరికాదన్నారు. చౌకబారు ఆరోపణలతో ఆలయ పవిత్రత దెబ్బతింటుందన్నారు. తనపై ఎలాంటి కేసులు లేవని, బ్రాందీషాపు లైసెన్స్ ప్రభుత్వం ఇచ్చిన లైసెన్స్ అని అన్నారు. 15 రోజులకు ఒకసారి వచ్చే ప్రదోషాల ఆహ్వానంలో ఎంఎల్ఎ పేరు చోటు కల్పించాల్సిన అవసరం లేదన్నారు. ప్రోటోకాల్ ప్రకారం శివరాత్రి బ్రహ్మోత్సవాలకు మాత్రమే వర్తిస్తుందన్నారు. దేవాదాయ చట్టానికి లోబడి నడుచుకుంటున్న ఈవోపై బెదిరింపులకు దిగడం ఎంఎల్ఎకు తగదన్నారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, హంస రుద్రయ్య, కష్ణయ్య యాదవ్, శ్రీనివాసులు నాయుడు, నాగభూషణమ్మ, నెల్సన్ మండేలా, జయంతి, దేవి, హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో పల్లికొండేశ్వర స్వామివారి ఆలయ చైర్మన్

కడుపునొప్పి తాళలేక విద్యార్థిని బలవన్మరణం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్(తొట్టంబేడు)

కడుపునొప్పి తాళలేక ఇంటర్ విద్యార్థిని చున్నీతో ఫ్యానుకు ఉరేసుకుని మతి చెందిన సంఘటన మండలంలోని ఎగువసాంబయ్యపాలెం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి పోతే.. స్థానిక గ్రామానికి చెందిన ఆదినారాయణరెడ్డి కుమార్తె సంజనారెడ్డి(17) తొట్టంబేడు ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఆరు నెలలుగా కడుపునొప్పితో బాధపడుతోంది. ఈ నేపథ్యంలో కడుపునొప్పి తాళలేక మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చున్నీతో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బంధువులు గుర్తించి ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తిరుపతిలో మృతదేహాలు కలకలం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని దామినేడు ఇందిరమ్మ గహాలలోని ఓ ఇంటిలో మూడు మృతదేహాలు బయటపడడంతో కలకలం రేపింది. పోలీసుల కథనం మేరకు... తమిళనాడు రాష్ట్రం, గుడియాత్తంకు చెందిన సత్యరాజ్ భార్యను వదిలి, అదే ప్రాంతానికి చెందిన పొన్నాగుట్టె నాయగి (30)తో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. మూడు నెలలు క్రితం గుడియాత్తం నుంచి మూడేళ్ల కుమారుడు మనీష్‌తో పాటు వచ్చిన పొన్నాగుట్టె నాయగి, సత్యరాజ్‌తో ఇందిరమ్మ ఇళ్లల్లో కాపురం పెట్టారు. స్థానికంగా కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరు ముగ్గురు గత నెల 22వ తేది ఇంటి లోపలికి వెళ్లిన వారు తిరిగి బయటకు రాలేదు. గదినుంచి దుర్వాసన వస్తుండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని తలుపులు బద్దలు కొట్టి, గదిలోకి వెళ్లారు. గదిలో ముగ్గురు మృతిచెంది వున్నారు. మతదేహాలను పరిశీలించిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను రుయాకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి ముఠాను శిక్షించాలి : సిపిఎం

ప్రజాశక్తి - గూడూరు టౌన్

గంజాయి ముఠా చేతిలో హత్యకు గురైన పెంచలయ్య హత్యకు నిరసనగా తిరుపతి జిల్లా గూడూరు లోని టవర్ క్లాక్ సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం సిపిఎం, సిఐటియు, కె.విపిఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ గంజాయి వ్యాపారానికి వ్యతిరేకంగా, యువత మత్తుకు బానిస కావద్దని అవగాహన కల్పిస్తున్నారన్న అక్కస్సుతోనే పెంచలయ్యను గంజాయి ముఠాసభ్యులు కిరాతకంగా హత్య చేశారన్నారు. ఇద్దరు పిల్లలను స్కూటీలో ఎక్కించుకుని స్కూలు నుంచి ఇంటికి తీసుకెళుతున్న సమయంలో ఎదురుగా వాహనంతో ఢీకొట్టి పెంచలయ్యపై గంజాయి ముఠా కత్తులు, గొడ్డళ్లతో దాడి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి. శివకుమార్, బి.వి.రమణయ్య, ఏంబేటి చంద్రయ్య, అడపాల ప్రసాద్, ఎస్.డి.రఫీ, ఎస్.కె.జిలాని భాష పాల్గొన్నారు.

శ్రీవారి సేవకులు బ్రాండ్ అంబాసిడర్లు


ప్రజాశక్తి - తిరుమల



శ్రీవారి సేవకులు హిందూ ధర్మానికి బ్రాండ్ అంబాసిడర్లని టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్యచౌదరి అన్నారు. మంగళవారం తిరుమలలోని సేవాసదన్‌లో గ్రూప్ సూపర్‌వైజర్లకు తొలి బ్యాచ్ ట్రెయిన్ ద ట్రైనీస్ శిక్షణా కార్యక్రమం జరిగింది. అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ శ్రీవారి సేవను మరింత బలోపేతం చేయడంలో భాగంగానే వారిలోని నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే ట్రెయిన్ ద ట్రైనీస్ శిక్షణ ఉద్దేశమన్నారు. వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాల పెంపు, కమ్యూనికేషన్, భక్తులతో నడవడిక, నాయకత్వ లక్షణాలు, టిటిడి చరిత్ర, శ్రీవారి సేవ ప్రాముఖ్యత, పురాణాల పరిజ్ఞానం తదితర అంశాలు ఉంటాయన్నారు. పండితులు డాక్టర్ మేడసాని మోహన్, డాక్టర్ దామోదర్‌నాయుడు, డాక్టర్ శ్రీనివాస్, టిటిడి చీఫ్ పిఆర్‌ఒ డాక్టర్ రవి, పిఆర్‌ఒ నీలిమ పాల్గొన్నారు.

సిఐటియు ఆలిండియా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్



విశాఖలో డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకూ జరగనున్న సిఐటియు 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.జయచంద్ర, టి.సుబ్రమణ్యం పిలుపునిచ్చారు. యశోదానగర్‌లోని సిఐటియు జిల్లా కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. జనవరి 4న జరగనున్న బహిరంగసభకు ఉద్యోగ కార్మికులు తరలిరావాలన్నారు. మోడీ పాలనలో కార్మిక హక్కులకు భద్రత లేదని, పోరాడి సాధించుకున్న హక్కులను లేబర్‌కోడ్స్ పేరుతో కాలరాస్తున్నాడని విమర్శించారు. దేశంలోని 80 కోట్ల కార్మికుల ప్రయోజనాలను పక్కన పెట్టి కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కార్మిక శక్తిని దోచుకునేలా ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 12 గంటల విధానాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీసుబేరర్స్ జి.బాలసుబ్రమణ్యం, పి.మునిరాజా, కె.వేణుగోపాల్, గండికోట నాగ వెంకటేష్ పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీలకు నిధులు కేటాయించాలి : ఎంపి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

జాతీయ పశు సంపద అభివృద్ధి మిషన్ అమలు స్థితిగతులు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందుతున్న ప్రయోజనాలపై లోక్‌సభలో తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నించారు. కేంద్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్‌సింగ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు మొత్తం 113.06 కోట్లు కేటాయించగా, అందులో 53.53 కోట్ల నిధులను రాష్ట్రానికి విడుదలైనట్లు తెలిపారు. తిరుపతి జిల్లాకు ప్రత్యేకంగా రూ.5.27 కోట్ల నిధులు కేటాయించారన్నారు. జిల్లాలో 15,553 పశువులకు బీమా చేసి రూ.2.89 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. అలాగే రైతులకు 1,463 పశుగ్రాసం మిని కిట్లు పంపిణీ చేసినట్టు పేర్కొన్నారు. పశుసంవర్ధక రంగంలో స్థానిక యువతకు నైపుణ్యాభివద్ధి అందించే కార్యక్రమంలో భాగంగా 62 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. మొత్తంగా తిరుపతి జిల్లాలో రూ.5.89 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని మంత్రి వివరించారు.

అర్హులందరికీ రేషన్ : ఎంఎల్‌ఎ

తిరుపతి టౌన్ : అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌ను ఎన్డీయే కూటమి ప్రభుత్వం అందిస్తోందని ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు చెప్పారు. పేదల కడుపు నింపేందుకు అన్నా క్యాంటీన్లను ప్రభుత్వం ఎర్పాటు చేసిందన్నారు... ప్రారంభించిందన్నారు. 10వ డివిజన్ పరిధిలోని 35వ రేషన్‌షాపును ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు మంగళవారం పున ప్రారంభించారు. కార్డుదారులకు ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికష్ణ, టీడీపీ క్లస్టర్ ఇంచార్జీ పులిగోరు మురళీ పాల్గొన్నారు.



నగరి సమస్యలు పరిష్కరించండి
మంత్రికి జనసేన నాయకుల వినతి


మంత్రిని సన్మానిస్తున్న జనసేన నాయకులు

ప్రజాశక్తి -పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గ సమ స్యలు పరిష్క రించాలని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు నగరి నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకుడు, పుత్తూరు రూరల్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ గోపి రాయల్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. ఈ సమావేశం జనసేన హస్తకళల అభివృద్ధి చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ నివాసంలో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. నగరి నియోజకవర్గ పరిస్థితులు, పార్టీ బలపరిచే కార్యక్రమాలు, స్థానిక ప్రజల అభ్యర్థనలు తదితర అంశాలపై మంత్రి సత్యప్రసాద్‌కు వివరించారు. ఈ సందర్భంగా వారు అనగాని సత్యప్రసాద్, అనగాని అశోక్, డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

శ్రీధర్ రెడ్డిని కలిసిన రామ్మోహన్


శ్రీధర్‌రెడ్డిని కలిసిన రామ్మోహన్

ప్రజాశక్తి -కోట : కోట మండలం రైతు సంఘం అధ్యక్షులుగా నియమితులైన మారంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని సిద్ధవరం పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు రామ్మోహన్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి చిత్ర పటం అందించారు. ఈ సందర్భంగా సోమవారం కోట మండలం లోని విద్యానగర్‌లో నివసిస్తున్న మారంరెడ్డి శ్రీధర్ రెడ్డిని కోట మండల రైతు సంఘం అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా మారంరెడ్డి శ్రీధర్ రెడ్డిని సిద్ధవరం పంచాయతీ టిడిపి నాయకులు ఇంగిలాల రామ్మోహన్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

పేదలకు భోజన పంపిణీ


పేదలకు భోజనం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్: వెంకటగిరిలో దిత్వా తుపాను కారణంగా కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో యువతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక కైవల్య నది తీరంలోని చింత చెట్టు వద్ద, సవారిగుంట, హెచ్‌పీ గ్యాస్ వద్ద, నిరుపేదలకు మంగళవారం భోజనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రగిరి శ్రీనివాసులు మాట్లాడుతూ నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పేద ప్రజలు ఇబ్బందులు పడు తున్నారన్నారు. కొన్ని ప్రాంతాల్లో కొందరు కనీసం వంట చేసుకునే పరిస్థితి కూడా లేదని తెలిపారు. కూలి పనులు లేక పస్తులు నెలకొన్న పరిస్థితి ఉండడంతో తమ ఫౌండేషన్ సేవ కార్యక్రమాల్లో భాగంగా పేదలకు భోజనం పంపిణీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో పేద ప్రజలకు తమ ట్రస్టు ద్వారా మరిన్ని సేవలు అందిస్తామని పేర్కొన్నారు.

అవగాహనతోనే ఎయిడ్స్ నియంత్రణ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: ఎయిడ్స్‌ను సరైన అవగాహనతోనే అరికట్టవచ్చని స్టెప్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీలమ్మ పేర్కొన్నారు. మంగళవారం పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఐసిటిసి కేంద్రంలో హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ ప్రమీలమ్మ, సమాజంలో ఎయిడ్స్ గురించి ఇంకా అపోహలు వున్నాయని ప్రతి వ్యక్తి శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. అనంతరం పది మంది బాధితులకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, న్యూట్రిషన్ పౌడర్, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిటిసి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్, కౌన్సిలర్ చెంచమ్మ, ఎల్‌టి సోమశేఖర్, స్టెప్స్ ప్రాజెక్ట్ మేనేజర్ కళావాణి, ఔట్రీచ్ వర్కర్లు భువనేశ్వరి, అరుణలత, అరుళ్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు జడ్పీ బాయ్స్ హైస్కూలులో స్కూల్ అసిస్టెంట్ సంస్కృతం పోస్ట్ -1 ఖాళీగా వుందని, ఈ పోస్టుకు కు అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ నియామకానికి అర్హతలు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని విద్యాశాఖ అధికారి రవీంద్ర బాబు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనరల్ క్వాలిఫికేషన్, ప్రొఫెషనల్ క్వాలిఫికేషన్ జీతం రూ.12,500 జీతం, డిసెంబర్ 2025 నుంచి ఏప్రిల్ 2026 వరకు మొత్తం ఐదు నెలలు పనిచేయాలని, అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఎంఈఓ కార్యాలయానికి ఈ నెల 5వ తేదీలోపు దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.

రామచంద్రపురం: మండలంలోని సొరకాయలపాళ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న సాంఘిక శాస్త్ర సబ్జెక్టు తాత్కాలిక ఉపాధ్యాయ పోస్టుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు ఓ మార్పుల నాయుడు, జయమేరీ కోరారు. మంగళవారం ఎంఆర్‌సీ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ సాంఘిక శాస్త్ర సబ్జెక్ట్ బోధన చేయటానికి బిఇడ్, డీఎస్సీ అర్హత పొందిన అభ్యర్థులు ఈనెల 4వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తులను రామచంద్రాపురం ఎంఈఓ కార్యాలయానికి అందజేయాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను కలెక్టర్ అధ్యక్షతన సెలక్షన్ కమిటీ ఎంపిక చేస్తుందని తెలిపారు. తాత్కాలిక ఉపాధ్యాయ పోస్టుకు ఎంపికైన అభ్యర్థులకు గౌరవ వేతనం నెలకు రూ.12,500 చెల్లించనున్నట్లు తెలిపారు. ఎంపికైన తాత్కాలిక ఉపాధ్యాయులు ఈనెల 8వ తేదీ నుంచి వచ్చే ఏడాది మే నెల 7వ తేదీ వరకు విధులు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులు పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 8523889992, ఎంఈఓ కార్యాలయాన్ని సంప్రదించాలని విద్యాశాఖ అధికారులు కోరారు.

డిప్యూటీ ఎంపీడీవోగా భార్గవ్

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి రూరల్(తొట్టంబేడు): మండలంలోని తొట్టంబేడు పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వ హిస్తున్న భార్గవ్ ఉద్యోగోన్నతి పొంది తొట్టంబేడు మండలం డిప్యూటీ ఎంపీడీవోగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి నుంచి డిప్యూటీ ఎంపీడీవోగా నాకు అవకాశం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విధి నిర్వహణలో శక్తి వంచన లేకుండా నిర్వర్తిస్తానని తెలిపారు.


నియామకపత్రం అందుకుంటున్న డిప్యూటీ ఎంపీడీవో

సైకిళ్ల పంపిణీ

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: గ్రామీణ గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చేపట్టిన 'సేవ' కార్యక్రమం కింద, నెలబాయు ఉన్నత పాఠశాల అనుబంధంగా ఉన్న యానాది కాలనీకి చెందిన ఇద్దరు విద్యార్థులకు సైకిళ్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమవారం హరిప్రియ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు హరిప్రియ మాట్లాడుతూ పాఠశాలకు దాదాపు 3 కిలోమీటర్ల దూరం నుంచి నడిచి వచ్చి చదువుకోవాల్సిన నేపథ్యంలో దాత డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల ఈ సైకిళ్లను అందించారని తెలిపారు.

ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలి
కమిషనర్‌కు సిఐటియు వినతి


వెంకటగిరిలో

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్: రిటైర్మెంట్ అయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, కార్మికులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కమిషనర్‌కు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సిఐటియు నాయకులు మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సిఐటియు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డీపల్లి చెంగయ్య మాట్లాడుతూ ఇటీవల ఐదుగురు పారిశుధ్య కార్మికులు రిటైర్మెంట్ అయ్యారని, ఇద్దరూ ఇంజినీరింగ్ కార్మికులు రిటైర్మెంట్ అయ్యారని అన్నారు. రిటైర్ అయిన కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి కుటుంబా లను ఆదుకోవాలని కోరారు. జీవో నెంబర్ 36 ప్రకారం చెత్త వాహనాల డ్రైవర్లకు 24, 500 రూపా యలు చెల్లించాలని కోరారు. కరోనా సమయం నుండి పనిచేస్తున్న కౌన్సిల్లో తీర్మానం చేసిన వారందరిని వెంటనే ఆప్కాసులోకి ఎక్కించాలన్నారు. చనిపోయిన వారికి ఇప్పటివరకు ఎక్స్ గ్రేషియా చెల్లించక పోవడం బాధా కరమన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చనిపోయిన కార్మికుల కుటుంబాలకు వెంటనే ఎక్స్‌గ్రేషియా, పిఎఫ్ పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. పారిశుధ్య పనులకు పనిముట్లు, సేఫ్టీ పరికరాలు ఇవ్వాలని అన్నారు. యూని ఫామ్ దుస్తులు, రెయిన్ కోట్లు ఇప్పించాలని కోరారు. సిబ్బందిని పెంచి కార్మికులపై పనిభారం తగ్గిం చాలని కోరారు. కమిషనర్ మాట్లా డుతూ కౌన్సిల్లో చర్చించి కౌన్సిల్ తీర్మానం ప్రకారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సిఐటియు వెంకటగిరి పట్టణ నాయకులు సుబ్బయ్యప్రసాద్ సుబ్రహ్మణ్యం, రిటైర్మెంట్ అయిన కార్మికులు చెంచు రామయ్య, దేవేంద్ర రెడ్డి, ఈశ్వరయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : గూడూరు మున్సిపల్ కమిషనర్ ఏ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం జిల్లా అధ్యక్షులు ధారా. కోటేశ్వరరావు, గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి. శివకుమార్, బి.వి.రమణయ్య పామంజి మణి,అడపాల ప్రసాద్, ఏంబేటి చంద్రయ్య, ఎస్.కె.జిలాని,పి.మణి,పి. పెంచలమ్మ, డిమణమ్మ, గండికోట మధు పాల్గొన్నారు.

ఎక్సైజ్ నేరాలు తగ్గుముఖం
అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంటు ఊహశ్రీ


రికార్డులు పరిశీలిస్తున్న అసిస్టెంటు ఎక్సైజు ఎస్‌పి

ప్రజాశక్తి- వాకాడు: గూడూరు డివిజన్‌లో గతంతో పోలిస్తే ఎక్సైజ్ నేరాలు గణనీయంగా తగ్గిపోయా యని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిం టెండెంట్ ఊహశ్రీ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం వాకాడు మండల కేంద్రంలో ఉన్న ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎక్సైజ్ ఎస్‌పి మాట్లాడుతూ గంజాయి, నాటుసారా ఎక్కడ లేదన్నారు. ప్రత్యేక నిఘా వుందని, నాటు సారా లేని జిల్లాగా తిరుపతి జిల్లాను ప్రకటించిన విషయం తెలిసిందే అన్నారు. అయినప్పటికీ ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఎక్సైజ్ పాలసీని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో వాకాడు ఎక్సైజ్ సిఐ ఆర్ వి ఎస్ ఎస్ ప్రసాద్, సబ్ ఇన్‌స్పెక్టర్ రసూల్, రషీద్, సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతగా విధులను నిర్వహించాలి: విసి

ప్రజాశక్తి - క్యాంపస్ : భారత రాజ్యాంగంలోని ప్రాథమిక విధుల ఆవశ్యకతపై అవగాహనతో ప్రతి ఒక్కరూ వర్సిటీ అభివృద్ధిలో సేవాభావంతో తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని ఎస్వీయూ విసి ఆచార్య టాటా నర్సింగారావు పిలుపునిచ్చారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని శ్రీనివాస ఆడిటోరియంలో మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి ఉపకులపతి, రిజిస్ట్రార్‌లు బోధనేతర సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆచార్య నరసింగరావు పలు విభాగాలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో బోధనేతర సిబ్బంది పనితీరుపై వస్తున్న విమర్శలను, ఫిర్యాదులను చక్కదిద్దుకోవాలని, సెక్షన్ లో ఒక ఉద్యోగి సెలవు పెడితే సంబంధిత సీటు పని ఆగిపోకూడదని, సర్టిఫికెట్ల కోసం వచ్చే విద్యార్థులకు సరైన సమయంలో వారి సర్టిఫికెట్లు అందించాలని కోరారు. విశ్వవిద్యాలయం పనితీరుపై బురదజల్లే ప్రయత్నాలను మన ఉద్యోగులు తిప్పికొట్టాలని, నిబద్ధతతో పనిచేయాలని కోరారు. వర్సిటీకి పెద్ద ఎత్తున బోధనేతర సిబ్బంది ఉండటం వల్ల చాలా ప్రయోజనాలున్నాయని, ఇంజనీరింగ్, కంప్యూటర్ సెంటర్, స్టోర్, ఆరోగ్య కేంద్రం వంటి విభాగాలు అత్యవసర సేవలందిస్తున్నాయన్నారు. ప్రతి ఉద్యోగి సమయపాలన పాటించాలని, ఫైళ్లను సకాలంలో అందించాలని, నూతన కోర్సులు, సిలబస్ వంటి వాటి సమాచారం బోధనేతర సిబ్బంది చొరవతో వేగంగా ముందుకు సాగు తోందన్నారు. తాను ఏ వ్యక్తిపై అధికారిగా కాకుండా, స్నేహపూర్వకంగా ఉంటానని, అందరూ పరస్పర సహకారంతో విశ్వవిద్యాలయాన్ని ప్రగతి పథంలో నడిపించాలని కోరారు. ఈ సమావేశంలో రెగ్యులర్ బోధనేతర సిబ్బంది, టైమ్ స్కేల్ సిబ్బంది, ఎన్ఎంఆర్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

తృతీయ సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల



ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో 2025-2026 విద్యా సంవత్సరంలో డిగ్రీ చదువుతున్న రెండవ సంవత్సరం విద్యార్థినులకు 3 నవంబర్ నుండి 12 నవంబర్ 2025 వరకు జరిగిన మూడవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి నారాయణమ్మ మంగళవారం విడుదల చేశారు. స్వయం ప్రతిపత్తిని సాధించి ఈ పరీక్షలు నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించిన టిటిడి ఉన్నతాధికారులకు ప్రిన్సిపల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరీక్షలలో 95 శాతం విద్యార్థినిలు ఉత్తీర్ణతను సాధించారని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎ విద్యుల్లత తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ జి భద్రమణి, సి దివ్యవాణి, సూపరింటెండెంట్ శాంతి, ఎగ్జామినేషన్ మెంబెర్స్ జి సుధాకర్, చంద్రశేఖర్, సంధ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

సెమినార్ హాళ్లు కేటాయించాలి
- విసికి ఐక్య విద్యార్థి సంఘాల నాయకుల వినతి

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలోని సెనేట్ హాలు, ఆడిటోరి యంలను విద్యార్థి సంఘాలకు గతంలో లాగే సమావేశాలు నిర్వహించడానికి, తమ అభిప్రాయాలను వ్యక్తపరచడానికి, విద్యా ర్థులను రాజకీయంగా చైతన్య పరచడానికి కేటాయించాలని కోరుతూ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు వర్సిటీ విసి ఆచార్య నరసింహారావుకు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో విద్యార్థి సంఘాలను అణగదొక్కడానికి కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలు వర్సిటీలో అమలు చేయరాదని, విద్యార్థి సంఘాల గొంతు నొక్కే చర్యలను వెంటనే ఆపాలని కోరారు. వర్సిటీకి సంబంధం లేని బయట వ్యక్తులకు ప్రొఫెసర్ల పేర్లపై అనుమతులు ఇస్తున్నారని ఆరో పించారు. ఇకపై విద్యార్థి సంఘాల సమావేశాలకు అనుమతులు ఇవ్వకపోతే పరిపాలన భవనం ఎదుట నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. విసి స్పందిస్తూ ఇకనుంచి వర్సిటీలో చదువుతూ విద్యార్థి సంఘాల్లో పనిచేస్తున్న వారికి మాత్రమే ఆడిటోరియంలను కేటాయిస్తామని, బయట వ్యక్తులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వబోమని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ఎఫ్ఐ అశోక్, ఏఐఎస్ఎఫ్ చిన్న, ప్రవీణ్, వైఎస్ఆర్‌వి ప్రేమ్‌కుమార్, ఎన్ఎస్‌యుఐ శివ బాలాజీ, నెల్స సుందర్ రాజు, పీడీఎస్‌ఓ స్రవంతి, ఏఐడీఎస్‌ఓ నవీన్, బీసీ సంఘం తిరుమలేష్, మహేష్, ముని, యుగంధర్ పాల్గొన్నారు.

కోట చల్ల కాలువ ఆనకట్ట పరిశీలన


ఆనకట్ట కాలువను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని కోట క్రాస్ రోడ్డు సమీపంలో ఉన్న చల్ల కాలువ ఆనకట్టను, కాలువ సిస్టంను సోమవారం స్థానిక తహశీల్దారు కటారి జయ జయ రావు, ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్‌లు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా దిత్వా తుపాన్ లో భాగంగా స్థానిక అధికారులు కాలువ పై పొర్లుతున్న వరదనీటి ప్రవాహం తీరుపై ముందుస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. కాలువకు సంబంధించిన గేట్లు స్థితిగతులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏ ఈ మునిరత్నం, ఆర్ ఐ ప్రసాద్, విఆర్‌ఓ కృష్ణయ్య లు పాల్గొన్నారు.

సీఎం దృష్టికి తీసుకెళ్లండి: టిడిపి


వినతిపత్రం అందిస్తున్న విజయబాబు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గ పరిధిలోని విజయ పురం, నింద్ర, నగరి మండలాలను తిరుపతి జిల్లాలో విలీనం చేసే అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల జిల్లాల విభజనలో నగరి నియోజక వర్గంలోని మొత్తం ఐదు మండలాల్లో విజయపురం, నింద్ర, నగరి మండలాలను చిత్తూరు జిల్లాలోనూ పుత్తూరు, వడమాలపేట మండలాలను తిరుపతి జిల్లాలో కలిపారని రెండు మండలాలు ఒక జిల్లాలో మరో మూడు మండలాలు మరొక జిల్లాలో ఉండడం వల్ల అభివృద్ధికి ఆటంకంగా మారుతోందని పేర్కొన్నారు. ముఖ్యంగా విజయపురం, నింద్ర మండలాల ప్రజలు చిత్తూరు కలెక్టర్ కార్యాలయానికి తమ పనుల నిమిత్తం వెళ్లాలంటే సుమారు వంద కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని దీన్ని దృష్టిలో వుంచుకుని సమీపంలోని తిరుపతి జిల్లాలో విలీనం చేయాలని కోరారు. మంత్రి మాట్లాడుతూ ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళతానని తెలిపారు.

ఘనంగా కాలుష్య నియంత్రణ దినోత్సవం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుపతి ప్రాంతీయ కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం ఆధ్వర్యంలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని మంగళవారం తనపల్లిలోని శ్రీవాత్సల్ గురుకుల విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన కాలుష్య నియంత్రణ మండలి సహాయ పర్యావరణ ఇంజనీర్ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ బోపాల్ గ్యాస్ ఉదంతం మానవాళికి చేసిన తీవ్ర నష్టాన్ని వివరించి జాగ్రత్తలను వివరించారు. శ్రీవాత్సల్ గురుకుల విద్యాలయం అకాడమిక్ కోఆర్డినేటర్ శైలజ, ప్రిన్సిపాల్ దుర్గారావు మాట్లాడుతూ కాలుష్య నియంత్రణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సదాశివ కోన అభివృద్ధికి రూ.60 లక్షలు మంజూరు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాలపేట మండలం సదాశివకోన అభివృద్ధికి నిధులు చేయాలని నగరి గాలి భాను ప్రకాష్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వినతి మేరకు రూ.60 లక్షలు మంజూరు చేసినట్లు దేవదాయ ధర్మదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యేకు తెలిపారు. కామాక్షి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయ పునరుద్ధరణ పనులు నిమిత్తం నిధులు మంజూరు చేయించడంపై ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్, పాలకవర్గం, భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రోటోకాల్ పాటించని ఈవోపై చర్యలు తీసుకోవాలి: సిపిఎం


దాసరి జనార్ధన్

ప్రజాశక్తి - నాగలాపురం: సురుటుపల్లి దేవస్థానం ఈవో సత్యవేడు ఎమ్మెల్యేకు ప్రోటోకాల్ పాటించని కారణంగా ఆమెపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి దాసరి జనార్ధన్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఎన్నికల్లో గెలిచినప్పటికీ సురుటుపల్లి పల్లి కొండేశ్వర స్వామి దేవస్థానం ఈవో రాజకీయ కారణాలతో ప్రోటోకాల్ పాటించకుండా అవమానిస్తున్నారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యేకు రాజ్యాంగపరంగా కల్పించిన హక్కులు, బాధ్యతలను అధికారులు గౌరవించాలని సూచించారు. సత్యవేడు నియోజకవర్గంలో అధికార పార్టీలో ఉన్న వర్గ పోరాటాలలో అధికారులు ఒక వర్గానికి కొమ్ము కాస్తు ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేను అవమానించడం దారుణం అన్నారు. జనరల్ నియోజకవర్గాల్లో ఇలాంటి పరిణామాలు జరిగితే పరిణామాలు ఎలా ఉంటాయో అధికారులకు బాగాతెలుసునని జనార్ధన్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై జిల్లా స్థాయిలో అధికారులుజోక్యం చేసుకొని ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

సత్యవేడు: ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విషయంలో ప్రోటోకాల్ పాటించని పల్లి కొండేశ్వరస్వామి ఈవోపై చర్యలు తీసుకోవాలని సత్యవేడు అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరమణ కోరారు. ప్రజల చేత ఎన్నికైన ఓ దళిత ఎమ్మెల్యేని అవమానించడం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడం తగదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఆలయ ఈవో పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

62 మంది ఉద్యోగాలకు ఎంపిక


ఉద్యోగాలకు ఎంపికైన 62 మంది విద్యార్థినులు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో చివరి సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్, ఎంసీఏ విద్యార్థినులకు ఎపిఐటిఎ సంస్థ మంగళవారం నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో పలువురికి ఉన్నత ఉద్యోగాలు లభించాయి. అందులో 62 మంది ఉద్యోగాలు సాధించారని ప్లేస్‌మెంట్ అధికారి ఆచార్య బి కిషోరి తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థినులను ఉపకులపతి ఆచార్య వి.ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ రజిని, ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ పి మల్లికార్జున అభినందించారు.

రేపు డీడీఓ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఈ నెల 4వ తేదీన స్థానిక జీవనోపాధుల వనరుల శిక్షణా కేంద్ర భవన సముదాయంలో శ్రీకాళహస్తి డివిజన్ డెవలప్‌మెంట్ అధికారి కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. ఆ మేరకు శ్రీకాళహస్తి డిడిఓ ఎం సుస్మిత మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో డీడీవో కార్యాలయాలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వర్చువల్‌గా ప్రారంభిస్తారని ఆమె పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాలను కలిపి డిడిఓ కార్యాలయం ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

పొలాల్లోకి వెళ్లనివ్వకుండా గేటు ఏర్పాటు
- కబ్జా దారుడిపై ఆగ్రహించిన రైతులు
- న్యాయం చేయాలని అధికారులకు రైతుల వినతి


పొలాల్లోకి వెళ్లనివ్వకుండా కబ్జాదారుడు ఏర్పాటు చేసిన గేటు

ప్రజాశక్తి -చంద్రగిరి: చంద్రగిరిలో కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమిని ఓ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు ఆక్రమణకు పాల్పడ్డాడు. ప్రభుత్వ భూమిలో యథేచ్ఛగా ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టారు. అంతేకాకుండా తన పట్టా భూమిలో వేసిన వెంచర్లో రైతులకు దారి ఇవ్వకుండా గేటు ఏర్పాటు చేశారు. దీనిపై రైతులు అధికారులకు ఫిర్యాదు చేసారు. చంద్రగిరి గ్రామ లెక్కదాఖల్లోని సర్వే నెంబర్ 34లో 2.33 ఎకరాలు ప్రభుత్వ భూమి వుంది. సర్వే నెంబర్ 37లో 1.62 సెంట్లు ప్రభుత్వ కాలువ పోరంబోకు స్థలం వుంది. ఈభూమి విలువ సుమారు రూ.12 కోట్ల రూపాయలు ఉంటుంది. అయితే 34 లో ఉన్న విస్తీర్ణానికి ప్రభుత్వం డీకేటీ పట్టా ఇచ్చినట్లు ఆ పట్టాను కొనుగోలు చేసి, దాని పక్కనే ఉన్న సర్వే నెంబర్ 34లో ఉన్న కాలువ పోరంబోకు స్థలాన్ని ఆక్రమించుకుని ప్రహరీ గోడ నిర్మాణానికి గోతులు తవ్వి పిల్లర్లు వేస్తున్నారు. ఈ కాలువ పోరంబోకు స్థలంలో గతంలో 2022లో అప్పటి రెవెన్యూ అధికారులు కాలువ పోరంబోకు స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని నోటీసులు జారీ చేయడంతో నోటీసు ఆధారంగా ఆక్రమణ దారుడు దీనిపై కోర్టును ఆశ్రయించి, ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నాడు. అయితే కాలువ పోరంబోకు స్థలంలో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడానికి చర్యలు చేపట్టారు. కాలువ పోరంబోకు స్థలం పక్కనే ప్రవేటు వెంచర్లో ఉన్న దారిలో రైతులను పొలాలకు వెళ్లనీయకుండా గేటు ఏర్పాటు చేసి, తాళాలు వేసుకొన్నారు. దీనిపై రైతులు పంచాయతీ కార్యదర్శి, డిప్యూటీ ఎంపీడీవో, తహశీల్దారు, వీఆర్వోలకు వినతిపత్రాలు ఇచ్చారు. తమకు వెంచర్లో ఉన్న దారి ద్వారా తమ పొలాలకు వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.


తహశీల్దారు వివరణ

చంద్రగిరి లెక్క దాఖల్లోని సర్వే నెంబరు 34లో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడంపై తహశీల్దారు శివరామసుబ్బయ్యను వివరణ కోరగా ఆయన స్పందించి మండల పరిధిలోని ఏ పంచాయతీలో ఉన్నప్రభుత్వ భూములు, కాలువలు కాపాడే బాధ్యత కార్యదర్శిలదే అని తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కొత్త పేరు..


విసిద్ధారామి రెడ్డి (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి -చిన్నగొట్టిగల్లు: చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త పేరు పెట్టింది. ఇకపై ఆ కళాశాల శ్రీ విసిద్దారామి రెడ్డి ప్రభుత్వ జూనియర్ జూనియర్ కాలేజి, చిన్నగొట్టిగల్లుగా పిలవనున్నారు. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పంపిన నివేదికను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సంబంధిత ఉత్తర్వులు జిఓఆర్‌టి నెం: 311 ద్వారా విడుదలయ్యాయి. ఈ పేరు మార్పు కళాశాల నూతన భవనం నిర్మాణం పూర్తయ్యిన తర్వాత అధికారికంగా అమల్లోకి రానుంది. తదుపరి చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సెక్రటరీ టు గవర్నమెంట్ కోన శశిధర్ విడుదల చేశారు. విద్యా శాఖ మంత్రి కార్యాలయం సహా సంబంధిత అధికారులకు ఉత్తర్వు ల ప్రతులు పంపినట్లు తెలిపారు. మాజీ జెడ్‌పి చైర్మన్ శ్రీ వి సిద్ధరామిరెడ్డి జ్ఞాపకార్థం కళాశాల పేరును మార్చినట్లు తెలుస్తోంది. కాలేజీ అభివృద్ధికి వి సిద్ధరామిరెడ్డి కుమారుడు శివ ప్రసాద్ రెడ్డి కోట్లాది రూపాయలు వెచ్చించి పాత భవనాలను పునరుద్ధ రించడంతోపాటు కళాశాల నూతన భవనాలను నిర్మించడం, మౌలిక వసతుల కల్పనకు ఆయన విశేష కృషి చేశారు. మండల ప్రజలు కళాశాలకు ఆయన పేరు పెట్టాలని డిమాండ్ రావడంతో ఇకనుండి శ్రీ వి సిద్ధరామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలగా ప్రభుత్వం కళాశాల పేరును మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.


కళాశాల నూతన భవనాలు

క్రైం న్యూస్

కారుతో సహా ఎర్రచందనం స్వాధీనం


ఎర్రచందనం దుంగలు, కారును స్వాధీనం చేసుకున్న ఫారెస్టు అధికారులు

ప్రజాశక్తి - చిన్నగొట్టిగల్లు: భాకరాపేట చామల రేంజ్ అటవీ శాఖ సిబ్బంది మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు నిర్వహించిన దాడిలో ఒక వాహనంతో పాటు ఎర్రచందనం దుంగల ను స్వాధీనం చేసుకున్నట్లు భాకరాపేట చామల రేంజ్ అటవీ శాఖ అధికారి వెంకటరమణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమవారం రాత్రి పది గంటలకు తమకు అందిన రహస్య సమాచారం మేరకు ఉస్తికాయలపెంట, ఎల్లమంద తదితర ప్రాంతాల నుండి ఎర్రచందనం దుంగలు తమిళ నాడుకు కారులో అక్రమ రవాణా చేస్తున్నారని సమాచారం అందిందని తెలిపారు. దీంతో తమ సిబ్బంది అప్రమత్తమై చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట, తలకోన మార్గ మధ్యంలోని తవ్వావాండ్లపల్లి వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో అనుమానిత కారు వచ్చిందన్నారు. తమను గమనించిన స్మగ్లర్లు కారును వదిలి చీకట్లో పారిపోయారని తెలిపారు. చీకట్లో ఎంత వెతికినా స్మగ్లర్లు దొరకలేదని, స్మగ్లర్లు వదిలి వెళ్లిన కారును గమనించగా 280 కేజీల బరువు కలిగిన తొమ్మిది ఎర్రచందనం దుంగలు ఉన్నాయని, కారుతో సహా వీటి విలువ సుమారు 12 లక్షల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. పారిపోయిన స్మగ్లర్ల కోసం విస్తృత గాలింపు చర్యలు చేపట్టామన్నారు. ఈ దాడిలో ఎఫ్‌బిఓలు వై రాజేష్ కుమార్, ఎం సదాశివయ్య, డ్రైవర్ హెచ్ శంకర్, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారన్నారు.

గంజాయి పట్టివేత
ఇద్దరు స్మగ్లర్లు అరెస్ట్

ప్రజాశక్తి - పిచ్చా టూరు: గంజాయి స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడ్డ ఇద్దరు నిందితులను మంగళవారం ఎస్పై వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి మీడియాకి ప్రవేశపెట్టారు. సులభంగా డబ్బు సంపాదించి జల్సాలకు అలవాటు పడ్డ ఇద్దరు శకుంతల 53 (వితంతు) తమిళనాడులోని దిండికల్లు గ్రామం మనోజ్ 23 (తండ్రి లేదు) కోయంబత్తూర్ కు చెందిన వీరిద్దరూ అనకాపల్లి నుంచి గంజాయి కొని చెన్నైలోనే కోయంబేడులో విక్రయించేవారు. వీరు తమిళనాడుకు తరలించేందుకు పిచ్చాటూర్ కేంద్రంగా ఎస్ఎస్‌బి పేట, సీతంజేరి, తిరువళ్లూరు మీదుగా చెన్నైలోని కోయంబేడుకు గంజాయిని తరలిస్తున్నారని పక్కా సమాచారం అందుకున్న డిఎస్‌పి రవికుమార్, సిఐ రవీంద్రలు పిచ్చాటూరు ఎస్ఐ వెంకటేశ్వర్లను అప్రమత్తం చేయడంతో ఈనెల 30 ఆదివారం సాయంత్రం వీరిని పిచ్చాటూరులో అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. గంజాయి తాగుతూ దొరికిన 20 సంవత్సరాలు జైలు శిక్ష కాయమని ఎస్పై తెలిపారు. ఈజీ మనీకి అలవాటుపడ్డ యువత దీన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ శ్రీనివాసులు, ఏఎస్ఐ వెంకటరాజు, హెడ్ కానిస్టేబుల్ చంద్రబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం మత్తులో స్నేహితుడు హతం

ప్రజాశక్తి - వరదయ్యపాళెం: పాతగొడవల నేపథ్యంలో మద్యం మత్తులో పోలూరు హరి అనే యువకుడిని అతని స్నేహితులే హత్యచేసిన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్పై మల్లికార్జున్ కథనం మేరకు.. మండలంలోని సీఎల్ఎన్పల్లి పంచాయతీ మిట్ట ఎస్సీకాలనీకి చెందిన పోలూరు హరి (33)కి రెండునెలల క్రితం గౌతమ్ అనే యువకుని మధ్య గొడవలు జరిగాయి. తర్వాత గొడవలు మరచి ఇద్దరు స్నేహంగా ఉండటంతో గత ఆదివారం గౌతమ్, తమ్ముడు ప్రేమ్ కుమార్ తో పాటు వారి స్నేహితులు కలిసి మద్యం తాగడానికి పోలూరు హరిని తమ ఇంటికి పిలిచారు. అందరూ మద్యంమత్తులో ఉండగా, పాతగొడవల కారణంగా ఇరువురి మధ్య మాటామాటా పెరిగింది. దీంతో పథకం ప్రకారం అన్నదమ్ములు గౌతమ్, ప్రేమ్ కుమార్ అక్కడే ఉన్న బండరాయితో పోలూరుహరి తలపై కొట్టడంతో తలపై బలమైన గాయంతో రక్తస్రావమై అతను అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం ఇంటి పక్కనే ఉన్న ఓ ఇంటిలో మృతదేహాన్ని పడేశారు. మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు డీఎస్పీ రవికుమార్, సీఐ మురళి, ఎస్పై మల్లికార్జున్ సంఘటనస్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. క్లూస్ టీం వేలిముద్రలను సేకరించారు. పోలీసులు నిందితుడు గౌతమ్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్యవేడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-బాలాయపల్లి: మండలంలోని అలిమిలి గ్రామానికి చెందిన పొట్టేళ్ల శీనయ్య, వెంకటరమణమ్మ ల కుమారుడు పొట్టేళ్ల ప్రసన్న కుమార్ (32) మూడు రోజులుగా కనిపించడం లేదని మంగళవారం బాలాయపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాపానాయుడుపేట విద్యార్థికి
రాష్ట్రస్థాయి జూడోలో కాంస్య పతకం

ప్రజాశక్తి -ఏర్పేడు : సత్య సాయి జిల్లా, చిగిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 జూడో రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాపా నాయుడు పేట 8వ తరగతి విద్యార్థిని యామిని (44 కిలోలు), కృష్ణయ్య కాలువకు చెందిన టి శోభనాద్రి, టి సాయి గీతాల కుమార్తె పాల్గొని ప్రతిభ చూపి కాంస్య పతకాన్ని సాధించారని పాఠశాల ప్రధానో పాధ్యాయులు జి మారయ్య తెలిపారు. పతకం సాధించిన విద్యార్థిని యామినిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడానికి అనుమతించిన తల్లి దండ్రులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు అభినందించారు.

గ్యాస్ లీక్
తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి- వాకాడు: వాకాడు మండల పరిధిలోని వాలమేడు గిరిజన కాలనీలో మాణికల సీనయ్య వంట చేసేందుకు సిలిండర్ ఓపెన్ చేయగా గ్యాస్ లీక్ కావడం, వెంటనే మంటలు రావడంతో భయపడి బయటికి పరుగు లు తీశారు. గ్రామస్తులు, కూటమి నాయకులు మాజీ ఎంపీపీ పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డికి సమాచారం అందించడంతో తక్షణం స్పందించి ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది, గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకొని సిలిండర్ నుండి గ్యాస్ లీక్ కాకుండా నిలుపుదల చేశారు. గ్యాస్ నిర్వాహకులు నాసిరకం సిలిండర్లను తమకు ఇవ్వడం వల్లే ఇలా జరిగిందని బాధితుడు సీనయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఇంటిలోని అత్యవసర సరుకులు, వస్తువులు దుస్తులు, ఐడి ప్రూఫ్‌లు పూర్తిగా కాలిపోయాయన్నారు. ఆర్థికంగా నష్ట పోయిన గిరిజన కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరు కులు కూటమి నాయకులు మాజీ వైస్ ఎంపీపీ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి బాధిత కుటుంబానికి అందించారు. ఈ సమాచారం అందుకున్న వాకాడు తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్ , ఆర్ఐ అఖిల్ లు బాధిత కుటుంబానికి నాల్గు వేల రూపాయలు నగదును, నిత్యావసర సరుకులు, రేషన్ బియ్యం అందించారు.

బాధితులకు పునరావాసం ఏర్పాటు

ప్రజాశక్తి -ఏర్పేడు :సదాశివ కోనకు వెళ్లి వరద ఉధృతిలో చిక్కుకున్న శ్రీకాళహస్తి చెందిన 22 మంది బాధితులకు ముసలిపేడు ప్రాథమిక పాఠశాలలో పునరావసం ఏర్పాటుచేసి భోజనాలను సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పేరు నాగరాజు నాయుడు, ఎమ్మార్వో భార్గవి, ఎంపీడీవో సౌభాగ్యమ్మ, ఏర్పేడు పోలీసులు మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

తుపాను నేపథ్యంలో అప్రమత్తం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్, వెంకటగిరి: దిత్వా తుపాను నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏ ఒక్క చెరువు కట్ట తెగకుండా, ప్రజలకు, రైతులకు నష్టం కలగకుండా చూడాలని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం వెంకటగిరి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన తుపాన్ సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 256 చెరువులు ఉండగా, అందులో 219 చెరువుల మరమ్మతులకు రూ. 12 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. అవసరమైతే రూ. 20 కోట్ల వరకు ఖర్చు చేసైనా సరే, ప్రతి చెరువును పటిష్టం చేస్తామన్నారు. డబ్బులకు ఎలాంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు.

తెలుగు గంగ జలాలతో చెరువులు నింపాలి

ప్రస్తుతం వృథాగా పోతున్న తెలుగు గంగ జలాలను సద్వినియోగం చేసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఏయే చెరువులకు అవకాశం ఉందో, ఆయా చెరువులను తెలుగు గంగ నీటితో నింపాలని ఆదేశించారు.

ఆందోళన వద్దు

రైతులకు అవసరమైన యూరియా, ఎరువులు ప్రభుత్వం సిద్ధంగా ఉంచిందని, రైతులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. 'కొంతమంది రైతులు ఎకరానికి 3 బస్తాలు అవసరమైతే, 5-6 బస్తాలు తీసుకెళ్లి స్టాక్ పెట్టుకుంటున్నారని దీనివల్ల కృత్రిమ కొరత ఏర్పడుతుందన్నారు. రైతులు ఒకేసారి స్టాక్ పెట్టుకోవద్దు, విడతల వారీగా ఎంత కావాలంటే అంత ఇస్తామని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, సీఎం చంద్రబాబు నాయకత్వంలో రైతును లాభసాటిగా మార్చడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.



తుపాను పరిస్థితిపై అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

ఫుట్ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టాలి

ఎంపీ గురుమూర్తికి వినతి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక గేటు పుత్తూరు, పరిసర గ్రామాల ప్రజల చిరకాల కోరిక అయిన ధర్మరాజుల గుడి వద్ద ఫుట్ఓవర్ బ్రిడ్జి విత్ ర్యాంప్ నిర్మాణంపై చర్యలు వేగవంతం చేయాలని మాజీ మంత్రి ఆర్కే రోజా సూచించినట్టు తెలిసింది. 2023 ఆగస్టు 16న రోజా, ఎంపీ గురుమూర్తితో కలిసి ఢిల్లీలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి ఫుట్ఓవర్ బ్రిడ్జి కోసం అధికారికంగా అభ్యర్థించి నప్పటికీ, నిర్మాణం ఆలస్యమవు తుండడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలల్లో ధర్మరాజుల గుడి వద్ద రైల్వే క్రాస్‌సింగ్‌లో చోటుచేసుకున్న ప్రమాదాల్లో సుమారు 13 మంది ప్రాణాలు కోల్పోవడం పట్ల రోజా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలను నివారించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని రోజా ఆదేశాల మేరకు, స్థానిక ప్రతినిధులు మంగళవారం ఎంపీ గురుమూర్తిని కలిసి పరిస్థితిని వివరించి, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఫుట్ఓవర్ బ్రిడ్జి విత్ ర్యాంప్ నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని కోరారు. ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

రెవెన్యూ అధికారుల నిరాకరణ

- స్పందించిన ఎమ్మెల్యే
- కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని మంత్రికి, కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి -చంద్రగిరి : చంద్రగిరి నియోజకవర్గంలోని పలు మండలాలలో పెరికబలిజ కులస్తులకు క్యాస్ట్ సర్టిఫికెట్స్‌ను రెవెన్యూ అధికారులు మంజూరు చేయడం లేదని బాధితులు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టికి తీసుకెళ్లడంతో, ఎమ్మెల్యే తిరుపతి కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వమించిన సమావేశంలో సదరు సర్టిఫికెట్స్ ను మంజూరు చేయాలని మంత్రి అనగాని సత్య ప్రసాద్, కలెక్టర్ వెంకటేశ్వర్‌కు తెలిపారు. గ్రామీణ మండలాలలో అవగాహన లేక చాలామంది లబ్ధిదారులు లబ్ధి పొందలేకపోతున్నారని అలాంటి వారికి గ్రామ సచివాలయాల ద్వారా, గ్రామ రెవెన్యూ అధికారుల ద్వారా అవగాహన సదస్సులు ఏర్పరిచి వారికి ఈకేవైసీ చేయించి ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరే విధంగా చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి, జిల్లా సివిల్ సప్లై అధికారులను ఎమ్మెల్యే కోరారు.

అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలి

కార్యకర్తల సమావేశంలో టిడిపి పరిశీలకులు మారెడ్డి శ్రీనివాసులు రెడ్డి

ప్రజాశక్తి -సత్యవేడు: టిడిపిలో ఉన్న ప్రతి కార్యకర్త, నాయకులందరూ పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని ఏకీభవించాలని టిడిపి ప్రత్యేక పరిశీలకులు మారెడ్డి శ్రీనివాసులు రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సత్యవేడు బేరిశెట్టి కళ్యాణ మండపంలో టిడిపి మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి సంస్థాగత ఎన్నికలపై కార్యకర్తలు , నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మారెడ్డి శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల రాక్షస పాలనను అంతమొందించడానికి అనేక పరీక్షలను ఎదుర్కొని పార్టీ జెండాలు మోసిన నాయకులకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఇటువంటి ట్రాక్ రికార్డు ఉన్న వారిని గుర్తించి పదవుల్లో అందలం ఎక్కిస్తామన్నారు. ఈ విషయంలో ఎటువంటి అపోహలకు తావు లేదన్నారు.ఇక్కడ కొన్ని రాజకీయ పరిణామాల నేపథ్యంలో టిడిపి సంస్థాగత ఎన్నికలు ఆలస్యమైందన్నారు.టిడిపి ఎప్పుడూ కూడా సంస్థగతంగా బలమైందన్నారు.క్షేత్రస్థాయిలో స్థాయిలో గ్రామ కమిటీలు మొదలు మండల,జిల్లా,రాష్ట్రస్థాయి కమిటీల వరకు ప్రజాస్వామ్యబద్ధంగా కార్యకర్తల మెజార్టీ అభిప్రాయం మేరకు తుది నిర్ణయాలు ఉంటుందన్నారు.ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని కూడా కలుపుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.పైగా పార్టీలో వారు చేసే సేవలను పరిగణలోకి తీసుకున్న తర్వాతే వారికి భవిష్యత్తులో ప్రాధాన్యత ఇచ్చే విషయాన్ని అధిష్టానం పరిశీలిస్తుందన్నారు. సంస్థాగత ఎన్నికలను సజావుగా పూర్తి చేయాలన్న ఉద్దేశంతో అధిష్టానం నలుగురు పరిశీలకులను నియమించినట్టు ఆయన గుర్తు చేశారు.మరో పరిశీలకులు రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పుడిప్పుడే అభివృద్ధితో పాటు సంక్షేమం కూడా పరుగులు తీస్తున్నట్టు చెప్పారు.ఆర్థికంగా చతికిలబడిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరిగి గాడిలో పెడుతున్నట్టు గుర్తు చేశారు. మండలంలో 28 పంచాయతీలో కూడా షెడ్యూల్ ప్రకారం పరిశీలకులు పర్యటించే స్థానిక నాయకులు కార్యకర్తలు అభిప్రాయాలు కూడా తెలుసు కుంటామన్నారు. కొన్ని కారణాలవల్ల ఎమ్మెల్యే ఆదిమూలం పార్టీ నుంచి అధిష్టానం సస్పెండ్ చేసిన తర్వాత ఇక్కడ పార్టీ వ్యవహారాలు చూసుకోవడానికి టిడిపి ప్రోగ్రాం కో ఆర్డినేటర్‌గా నియమించిన శంకర్ రెడ్డికి పూర్తిగా సహకరించాలని పార్టీ పరిశీలకులు వెంకటేశ్వర యాదవ్ పార్టీ శ్రేణులకు ఉద్బోధించారు. మరో పరిశీలకులు సురేష్ రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ పరంగా ఏదైనా సమస్యలు తలెత్తితే రోడ్డుపైకి రాకుండా అంతర్గతంగా చర్చించుకుని పరిష్కరించు కోవాలన్నారు.ఈ సమావేశంలో మాజీ టిడిపి మండల అధ్యక్షులు పరమశివం,మాజీ ఎంపీపీ మస్తాన్,క్లస్టర్ ఇంచార్జ్ శివ కుమార్ నాయుడు,నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, లోకయ్య రెడ్డి,మురళి(చికెన్ చిన్న) సర్పంచులు గోవిందస్వామి,రూబెన్ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం పాటించాలి

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో ఉన్నత పదవులలో సామాజిక న్యాయం పాటించాలని ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు కోరారు. మంగళవారం విసి ఆచార్య టాటా నరసింగరావును ఆ సంఘం నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీలో అన్ని విభాగాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని, అన్ని విభాగాల ప్రమోషన్లలో కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరారు. వర్సిటీ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో మాదిగ సామాజిక వర్గానికి సంబంధించిన ప్రొఫెసర్లకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు దేవరపల్లి బిక్షాలు, నరేంద్రబాబు, ధనుంజయలు, గోపి, రామకృష్ణ, డాక్టర్ కిషోర్ మాదిగ, డాక్టర్ మధు మాదిగ, ఆదిశేషయ్య మాదిగ, మల్లెపోగు వెంకటస్వామి మాదిగ,మేత్తాళ్ల చంద్రలు పాల్గొన్నారు.

టిడిపి అధ్యక్షుడి ఎన్నికపై సమావేశం

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: తిరుపతి జిల్లా బిఎన్ కండ్రిగ మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో టిడిపి మండల అధ్యక్షుడి ఎన్నిక నిర్వహణపై పార్టీ అధిష్టానం ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి అధిష్టానం నియమించిన నలుగురు అబ్జర్వర్లతో కూడిన బృందం, చామర్తి సురేష్ రాజు, ఎల్ సి రమణారెడ్డి బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు, మర్రెడ్డి శ్రీనివాసులు, హాజరై, ఎన్నికల ప్రక్రియ, అభ్యర్థుల ఎంపిక, పార్టీ అంతర్గత సమీకరణలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. మండలంలోని టిడిపి నాయకులు, క్లస్టర్లు, గ్రామ స్థాయి కమిటీ సభ్యులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సమావేశంలో పాల్గొన్నారు. నాయకుల మధ్య అభిప్రాయాల సేకరణతో పాటు రాబోయే ఎన్నికల్లో పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన చర్యలపై అబ్జర్వర్లు సూచనలు ఇచ్చినట్లు సమాచారం.

పశువైద్య కళాశాలలో జాతీయ సదస్సు

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వ విద్యాలయంలోని వెటర్నరీ కళాశాలలో డిసెంబర్ 4, 5వ తేదీల్లో పిజి., డాక్టరల్, యుజి చివరి సంవత్సరం విద్యార్థులకు "వెటర్నరీలో పరిశోధన , నూతన ఆవిష్కరణలు, పశువుల ఆరోగ్యం , ఉత్పాదనపై ప్రభావం" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు చైర్మన్, కార్యనిర్వహణ అధికారి డాక్టరు పి జగపతి రామయ్య మంగళవారం తెలిపారు.

భక్తుల పదేళ్ల కల సాకారం

- పల్లికొండేశ్వర ఆలయ ఛైర్మన్ పద్మనాభ రాజు

ప్రజాశక్తి-నాగలాపురం :సురుటుపల్లి పల్లికొండేశ్వర ఆలయ భక్తుల పదేళ్ల కల నేటితో సాకారం అయిందని ఇందుకు తోడ్పాటు అందించిన దాతలు నియోజకవర్గ ప్రోగ్రాం కమిటీ సమన్వయకర్త కూరపాటి శంకర్ రెడ్డి అందించిన 15 లక్షలు, పిచ్చాటూరు మిల్క్ డెయిరీ ఎండి మునిశేఖర్ నాయుడు అందించిన పది లక్షలు మొత్తంగా 25 లక్షలు మాడవీధుల్లో రథోత్సవానికి అడ్డంగా ఉన్న ఇంటి యజమానికి ఆ పైకం చెల్లించి ఆ ఇంటిని తొలగిస్తున్నా మనీ ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పద్మనాభ రాజు తెలిపారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రథోత్సవం ఎలాంటి ఆటంకం లేకుండా ఇకపై మాడవీధుల్లో తిరుగుతూ భక్తులకు దర్శనమిస్తుందన్నారు. అలాంటి దాతలను సన్మానించడం సత్కరించడం తమ బాధ్యత అని దీన్ని కూడా వక్రీకరించడం ఏమిటని ఎమ్మెల్యే ను ప్రశ్నించారు. ఇలాంటి చౌకబారు ఆరోపణలతో ఆలయ పవిత్రత దెబ్బ తింటుందన్నారు. తనపై ఎలాంటి కేసులు లేవని, బ్రాందీ షాప్ లైసెన్స్ ప్రభుత్వం ఇచ్చిన లైసెన్స్ అని, దానిపై కూడా రాద్ధాంతం ఎందుకు అన్నారు. ఇక ప్రోటోకాల్ విషయానికి వస్తే 15 రోజులకు ఒకసారి వచ్చే ప్రదోషాల ఆహ్వానంలో ఎమ్మెల్యే పేరు చోటు కల్పించాల్సిన అవసరం లేదు. ప్రోటోకాల్ ప్రకారం శివరాత్రి బ్రహ్మోత్సవాలకు మాత్రమే



వర్తిస్తుందన్నారు. దేవాదాయ చట్టానికి లోబడి నడు చుకుంటున్న ఈవో పై బెదిరింపులకు దిగడం ఎమ్మెల్యేకు తగదన్నారు. శివజ్ఞతో శివునికి సేవ చేయడానికి వచ్చిన నాపై నీలా పనినిందలు వద్దన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండి సభ్యులు, హంస రుద్రయ్య, కృష్ణయ్య యాదవ్, శ్రీనివాసులు నాయుడు, నాగభూషణమ్మ, నెల్సన్ మండేలా, జయంతి, దేవి, హేమంత్ కుమార్ పాల్గొన్నారు.



బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటుకు కృషి

- టిడిపి పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్ లావు కృష్ణ దేవరాయలు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని అని టిడిపి పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ లావు కృష్ణ దేవ రాయలు అన్నారు. బాలాజీ రైల్వే డివిజన్ సాధన కమిటీ సభ్యులు ఢిల్లీలో పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సందర్భంగా టిడిపి పార్లమెంటు ఫ్లోర్ లీడర్ లావు కృష్ణ దేవరాయలు ని కలిసి వినతిపత్రం అందించారు.టిడిపి పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్ లావు కృష్ణ దేవ రాయలు ని కలిసి బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు గురించి క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు కు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లి బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు దిశగా తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ విషయం వెంటనే రైల్వే మంత్రి తో అపాయింట్ మెంట్ తీసి ఇస్తానని అయన అన్నారు. ఈ సందర్భంగా బుధవారం కూటమి నేతలతో సమావేశం ఏర్పాటు చేస్తానని ఆయన చెప్పారు. ఇందులో భాగంగా ఎన్ ఎఫ్ ఐ ఆర్ మర్రి రాఘవయ్యని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. వారు కూడా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ , ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ పి.సి. రాయలు , ఫిల్మ్ సొసైటీ చైర్మన్ ఎమ్.వేణుగోపాల్ రెడ్డి , సూరినేని బుజ్జి బాబు నాయుడు , సిటీ జిఎం రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు.

ఏపీపీటీడీ ఎంప్లాయిూస్ యూనియన్ ఎన్నిక

ప్రజాశక్తి - పుత్తూరుటౌన్: పుత్తూరు డిపోలో ఏపీపీటీడీ ఎంప్లాయిూస్ యూనియన్ సర్వసభ్య సమావేశం మంగళవారం పుత్తూరు ఏపీఎస్ఆర్టీసీ డిపోలో చంద్ర అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో కమిటీకి మార్పులు చేసి నూతన బాధ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిపో అధ్యక్షుడిగా కండక్టర్ పిఏ చలపతి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డ్రైవర్ ఎస్‌వి రావు ఎంపికయ్యారు. జాయింట్ సెక్రటరీగా కండక్టర్ విరమేశ్, ప్రచార కార్యదర్శిగా కండక్టర్ యన్ శంకర్ అయ్యప్ప, ట్రెజరర్‌గా కండక్టర్ యం జీవకుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఆకస్మిక ప్రమాదాల కమిటీ కన్వీనర్‌గా జీ రజినీ, మహిళా వింగ్ కన్వీనర్‌గా పి దేవిక ఎంపికయ్యారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ మురగమ్మ, జిల్లా అధ్యక్షుడు జిఆర్ చంద్ర, జిల్లా కార్యదర్శి వి మస్తాన్, జిల్లా ప్రచార కార్యదర్శి జే సతీష్ నాయుడు, ఎంప్లాయిూస్ యూనియన్ కార్యదర్శి ఎస్ ప్రతాప్ పాల్గొన్నారు.



చిన్నారికి 'సిఎం సహాయ నిధి' మంజూరు

ప్రజాశక్తి -పుత్తూరు టౌన్: చెన్నై రైన్ బో చిల్డ్రన్ హాస్పిటల్ లో బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ చేసుకునే నిమిత్తం ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించి సాయపడాలని సాఖమూరి మేధస్వి తల్లిదండ్రులు రెండు రోజుల క్రితం నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌ని కలిసి విజ్ఞప్తి చేశారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి రెఫెరల్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు పంపారు. 24 గంటల్లో రూ.5 లక్షలు రూపాయలను సహాయ నిధి కార్యాలయం మంజూరు చేసింది. ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ రెఫెరల్ తో అప్లై చేసిన 24 గంటల్లో ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యాలయం మంజూరు చేసింది. చెన్నైలోనే ఓ ప్రైవేట్ చికిత్స పొందుతున్న చిన్నారికి ఈ ఐదు లక్షలను నేరుగా వైద్యశాలకు అందేలా ఎమ్మెల్యే చర్యలు తీసుకున్నారు. వారి కుటుంబ సభ్యులు ఆపదలో ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.